క్లుప్తంగా

రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సైదులు

మాడుగులపల్లి: మండలంలోని చెర్వుపల్లి గ్రామం నుంచి తిప్పర్తి మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారి ఇరువైపులా కంపచెట్లు పేరుకుపోయి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. జెడ్పీటీసీ పుల్లెంల సైదులుతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు విషయాన్ని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మరమ్మతులకు వెంటనే రూ. 2 లక్షలు అందజేశారు. బుధవారం జెడ్పీటీసీ సైదులుతోపాటు వడ్డే సైదిరెడ్డి జేసీబీ సాయంతో పనులను ప్రారంభించారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ఎంపీ వెంకట్‌రెడ్డికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎరుకల వెంకన్న, సాయిలు, సతీష్‌రెడ్డి, లింగారెడ్డి, కంకణాల నాగిరెడ్డి, మోహన్ పాల్గొన్నారు.

సెప్టెంబర్ 10న బీసీల 'సింహగర్జన'

మిర్యాలగూడ టౌన్ : సామాజిక న్యాయం, సబ్బండ కులాలకు రాజ్యాధికారమే లక్ష్యంగా సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో బీసీల సింహగర్జన మహాసభను నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. బుధవారం స్థానిక బీసీ భవనంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 60 సీట్లు బీసీలకు కేటాయించాలన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు టికెట్లు ఇవ్వాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ పార్టీ సిట్టింగ్‌లకు సీట్లు ఇస్తే మనగడ ఉండదన్నారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు బంటు వెంకటేశ్వర్లు, జానపాటి రవి, రాంబాబు యాదవ్, నక్క శేఖర్, సతీష్ తదితరులున్నారు.

కరపత్రం ఆవిష్కరణ

కొండమల్లేపల్లి : పల్లె పల్లెకు బీఎస్పీ.. ప్రగతి భవన్‌కు ఆర్ఎస్పీ యాత్రను విజయవంతం చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్ర కృష్ణజాంభవ్, నియోజకవర్గ అధ్యక్షుడు రమావత్ రమేశ్‌నాయక్ కోరారు. బుధవారం ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని కొండమల్లేపల్లి బీఎస్పీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు భరోసా కల్పించడానికి యాత్ర కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి బాలునాయక్, మండల అధ్యక్షుడు గ్యార యాదగిరి, కూర శ్రీకాంత్, సామేల్, అనిల్, కిరణ్, రవినాయక్, ప్రభు, వినోద్‌నాయక్, శంకర్‌నాయక్, నరేశ్‌నాయక్ పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో ప్రతిభ

మిర్యాలగూడ టౌన్ : ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా యంగ్ విన్‌వాయిస్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ వారు నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో మిర్యాలగూడకు చెందిన బట్టు శతమన్యు ప్రతిభ చూపాడు. ఈ ప్రతిభా అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని బుధవారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డు డ్రాయింగ్ మాస్టర్ యునుగుర్తి విజయ్‌కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. శతమన్యు మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్‌లోని ఢిల్లీ వరల్డ్ స్కూల్‌లో 3వ తరగతి చదువుతున్నాడు. ప్రతిభ చూపిన విద్యార్థిని పాఠశాల యాజమాన్యం, అధ్యాపక బృందంతో పాటు విద్యార్థి తల్లిదండ్రులు డాక్టర్ రమాదేవి, న్యాయవాది బట్టు వెంకటేశ్వర్లు అభినందించారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఉపధ్యాయులు

డిండి: ఉపధ్యాయ విద్యారంగ సమస్యల సాధనకు ఈనెల 19న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద టీపీయూఎస్ నిర్వహించే మహాధర్నా కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను బుధవారం మండల పరిధిలోని కందుకూర్‌లో ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కట్టెబోయిన శ్రీనివాసులు, కల్లాల సంతోష్‌రెడ్డి, గణేష్, యాదయ్య, నవీన్, సుమతి, రేణుక పాల్గొన్నారు.

చింతపల్లి : దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఈనెల 26న చేపట్టనున్న పల్లెపల్లెకు బీఎస్పీ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బుధవారం మండల కేంద్రంలోఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర కృష్ణ, రమేశ్, ఆంజనేయులు, ప్రకాశ్, మొగిలయ్య, ప్రసాద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ టౌన్ : హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 27న జగరనున్న బాం సేఫ్ పదో తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం డివిజన్ కన్వీనర్ మాలోతు దశరథనాయక్ కోరారు. బుధవారం స్థానిక తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద రాష్ట్ర మహాసభ వాల్ పోస్టరును విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మోసిన్ అలీ, అంజయ్య, నీలకంఠం నాయక్, శ్రీను, ఫారూఖ్ పాల్గొన్నారు.

నత్తనడకన 'కేజీబీవీ' నిర్మాణ పనులు

- గదులు సరిపడా లేక బాలికల ఇబ్బందులు
- 240 ఫైదిలుకు బాలికలకు ఆరు టాయిలెట్లే..
- వంతుల వారీగా స్నానాలకు...
- బాలికల మరుగుదొడ్లనే వినియోగించుకుంటున్న టీచర్లు



అసంపూర్తిగా కేజీబీవీ భవన నిర్మాణం



తరగతి గదులు లేక విద్యార్థులకు చెట్ల కింద బోధిస్తున్న ఉపాధ్యాయురాలు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : దేవుడు వరమిచ్చినా... పూజారి కరునించడాయే అన్నచందంగా ఉంది మండలంలోని కేజీబీవీ బాలికల పరిస్థితి. తిరుమలగిరి గ్రామం నూతన మండలంగా ఏర్పాటు కావడంతో ప్రభుత్వం ఇక్కడ కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాల భవనం నిర్మాణానికి రూ. 3.35 కోట్లు నిధులు మంజూరు చేసింది. మండలం ఏర్పాడి ఏడు సంవత్సరాలు అవుతున్నా అప్పటి నుంచి ఇప్పటి వరకు పాఠశాల రెండు గదుల భవనంలోనే కొనసాగుతోంది. ప్రభుత్వం నూతన భవనాన్ని ఏర్పాటు చేయడానికి గత సంవత్సరం క్రితమే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించినా నేటికీ ఈ భవనం పూర్తికాలేదు.

240 మందికి రెండే గదులు

నూతనంగా ఏర్పాడిన మండలాల్లో ఏర్పాటు చేసిన కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలల్లో ప్రభుత్వం ఆంగ్లమాధ్యమం ప్రారంభించింది. దీంతో ఈ పాఠశాలలో అడ్మిషన్ల సంఖ్య భారీగా పెరిగింది. పదో తరగతి వరకు ఈ పాఠశాలలో విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ పాఠశాలలో 240 మంది విద్యార్థులు ఉన్నారు. కానీ ఇక్కడ మాత్రం వారికి వసతులు కరువయ్యాయి. తొమ్మిది, పదో తరగతి విద్యార్థులను ఉన్న రెండు గదుల్లో బోధిస్తుండగా మిగతా విద్యార్థులను హాస్టల్ కోసం తీసుకున్న భవనంలో చెట్లకింద కూర్చోపెట్టి బోధిస్తున్నారు. అద్దె భవనంలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకొనే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వంతుల వారీగా..

పాఠశాలలో సరిపడా మరుగుదొడ్లు లేవు. 240 మంది బాలికలకు గాను ఆరు మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయి. స్నానం చేయాలంటే ఒక గంట ముందు నుంచే లైన్లో నిలబడాలి. పాఠశాల సిబ్బంది మరుగుదొడ్లు లేకపోవడంతో వారు కూడా వీటినే ఉపయోగించుకోవాల్సి వస్తోంది. దీంతో బాలికలు వంతుల వారీగా ఉపయోగించుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



పాఠశాలలో సరైన వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. గదులు ఇరుకుగా చిన్నవిగా ఉన్నాయి. కూర్చోవడానికి ఆ గదులు సరిపోవడం లేదు. క్లాసు రూంలోనే మా సామగ్రిని కూడా భద్ర పరుచుకంటున్నాం. వర్షాకాలం వస్తే మా పరిస్థితి ఇంకా ఇబ్బందికరంగా ఉంటది.

– లోహిత, కేజీబీవీ పాఠశాల విద్యార్థిని, తిరుమలగిరి

చెట్ల కింద కూర్చుంటున్నాం



పాఠశాలలో సరిపడా గదులు లేకపోవడంతో చెట్ల కింద కూర్చొని పాఠాలు వింటున్నాం. పాఠశాలలో స్నానపు గదులు, మరుగుదొడ్లు సరిపడా లేకపోవడంతో ఇబ్బంది అవుతోంది. దీంతో వంతుల వారీగా వెళ్లవలిసి వస్తుంది.

– హాసిన, విద్యార్థినీ, కేజీబీవీ

భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలి



బిల్డింగ్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. పనుల్లో వేగం పెంచి త్వరితగతిన భవనాన్ని పూర్తి చేయాలి. అద్దె భవనంలో మౌలిక వసతులు లేక బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అరకొర వసతుల నడుమ విద్యార్థులు చదువులు కొనసాగిస్తుంటే విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం తగదు.

– ఆకారపు నరేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు

పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ధ్యేయం

- ఎమ్మెల్యే నోముల భగత్



త్రిపురారం : మాట్లాడుతున్న ఎమ్మెల్యే నోముల భగత్

త్రిపురారం : పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే సీఎం కేసీఆర్ ధ్యేయమని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని కంపాలపల్లి గ్రామంలో 112, జి అన్నారం గ్రామంలో 78 మంది పేదలకు ప్రతి ఒక్కరికి 75 గజాల చొప్పున ఇళ్ల స్థలాలకు పట్టాలు, వివిధ గ్రామాలకు చెందిన 19 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. పారదర్శకంగా పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. తెలంగాణలో ఉన్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఉన్నాయా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే జానా రెడ్డికి ఎన్నికలు వచ్చే సరికి తండాలు గుర్తుకు వచ్చాయని, 36 ఏళ్లుగా ప్రజల వద్దకు రాని వ్యక్తి గిరిజన తండాల్లో పడుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, కలగాని శ్రవణ్ కుమార్, మట్టయ్య, సుభాష్ రెడ్డి, నరేందర్, డిప్యూటీ తహసీల్దార్ సైదులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

హాలియా : ప్రభుత్వం అమలు చేస్తున్న సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని అనుముల, పెద్దవూర, గుర్రంపోడు మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన 52 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.5లక్షల 22 వేల రూపాయల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజల దీవెనలు ఎల్లప్పుడు ఉండాలన్నారు.

చెంచువానితండా వాసుల హర్షం

తిరుమలగిరి(సాగర్) మండలంలోని నెల్లికల్ గ్రామ పంచాయతీ నుంచి వేరు చేసి చెంచువానితండా, మూలతండాను కలిపి నూతన గ్రామ పంచాయతీగా చెంచువానితండాను ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞత భావంగా ఆ గ్రామ నాయకులు ఎమ్మెల్యే నోముల భగత్‌ను కలిసి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం చెంచువానితండాకు చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, వివిధ మండలాల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, రవినాయక్, వైస్ ఎంపీపీ వజ్జ ధనంజయ, మార్కెట్ వైస్ చైర్మన్ ఆడేపు రామలింగయ్య, ఎంపీటీసీలు ఊర్లగొండ వెంకటయ్య, సూజాతపాండు నాయక్, డైరెక్టర్లు పాదిల శ్రీను, రాజేష్‌నాయక్ ఉన్నారు.

ఉపాధ్యాయుల డిప్యుటేషన్లు నిలిపివేయాలి



మాట్లాడుతున్న ఆకారపు నరేష్

హాలియా : ఉపాధ్యాయ అక్రమ డిప్యుటేషన్లను తక్షణమే నిలిపివేయాలని ఎస్ఎఫ్ఐ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో జరిగిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డిప్యుటేషన్లలో విద్యాధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తక్షణమే కలెక్టర్ స్పందించి పేద, మధ్య తరగతి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్, చందు, నవీన్, బ్రహ్మం తదితరులు ఉన్నారు.

చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ అర్బన్: ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న అక్రమ డిప్యుటేషన్లపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన డిప్యుటేషన్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శిర్ర సైదానాయక్, నాయకులు ముడావత్ జగన్, తరుణ్, రవి, కృష్ణ, జగదీశ్ తదితరులున్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు కృషిచేయాలి



కృష్ణకు నియమక పత్రాన్ని అందజేస్తున్న బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకవచ్చేందు ప్రతి కార్యకర్త ఇప్పటి నుంచే సైనికుడిలాగా పనిచేయాలని మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు జిల్లపల్లి పరమేష్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా వేములపల్లి మండల కేంద్రానికి చెందిన నాగవల్లి కృష్ణను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ నియమక పత్రాన్నిస్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బత్తుల లక్ష్మారెడ్డి బుధవారం నాగవల్లి కృష్ణకు అందజేసి మాట్లాడారు. ఓబీసీ సెల్ కార్యకర్తలందరూ సమష్టిగా పని చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎవరిని నియమించిన వారి గెలుపు కోసం కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, పాలగాని వెంకటేష్, రావు ఎల్లారెడ్డి, వేములపల్లి మాజీ సర్పంచ్‌లు నాగవెళ్లి మధు, రేగట్టి రవీందర్‌రెడ్డి, గంజి శ్రీనివాస్, పుట్టల కృష్ణయ్య, వెంకన్న, పల్లా వెంకన్న, దైదగిరి, మాతంగి చంటి తదితరులున్నారు.

విద్యుత్ కోతలు నివారించాలని వినతి



ట్రాన్స్‌కో డీఈకి వినతిపత్రం అందజేస్తున్న వెంకటాద్రిపాలెం వాసులు

మిర్యాలగూడ అర్బన్: మండలంలోని వెంకటాద్రిపాలెంలో విద్యుత్ కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు బుధవారం ట్రాన్స్‌కో డీఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాత్రి సమయంలో కరెంట్ పోవడంతో దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. తరుచు సబ్‌స్టేషన్‌లో ట్రిప్ అవుతున్నా పట్టించుకోవడంలేదని వాపోయారు. అధికారులు స్పందించి విద్యుత్ సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో దశరథనాయక్, బాలాజీ, విజయ్‌నాయక్, కిషన్‌నాయక్, యాదగిరి, నరేష్ తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

త్రిపురారం : మండలంలోని మర్రిగూడెం గ్రామానికి చెందిన గందే సత్యనారాయణ అనారోగ్యంతో బుధవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డిలు వేర్వేరుగా బుధవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు అనంత రెడ్డి, బిట్టు శేఖర్,బాల్తి శ్రీను, వెంకటేశ్వర్లు, సైదయ్య, చిన్న అంజయ్య, వలిశెట్టి పెద్ద భద్రయ్య, రవీందర్, పెద్ద సోమయ్య, చిన్న భిక్షం, గోళ్ల ఎల్లయ్య, సత్యమయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

దామరచర్ల తహసీల్దార్‌కు సన్మానం

మిర్యాలగూడ : దామరచర్ల తహసీల్దార్‌గా నూతనంగా నియమితులైన జవహర్‌లాల్‌ను బీసీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడారు. మండలంలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఎర్రమాద కుమార్, ఎంఎస్ఎఫ్ నాయకులు కోట చంద్రబాబు, బీసీ సంఘం నాయకులు పున్నయ్యనాయుడు, గాలి సంజీవరెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాలను పూర్తి చేయాలి

మిర్యాలగూడ : మండలంలోని ఆయా గ్రామాల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండల ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తెలంగాణ హరితహారంలో నాటిన ప్రతి మొక్కను సరంక్షించాల్సిన బాధ్యత టీఏలు, ఎఫ్ఏలపై ఉందన్నారు. సమావేశంలో ఎంపీఓ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, ఏపీఓ కళావతి, టీఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

పెద్దవూర: మండలంలోని పులిచర్లను నూతన మండలంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పులిచర్ల మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. బుధవారం పులిచర్ల గ్రామంలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. పులిచర్లను మండలంగా ఏర్పాటు చేసేదాకా దీక్షలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిక

దేవరకొండ: చింతపల్లి మండలం హరిజనాపురం గ్రామానికి చెందిన పలువురు పెద్ద ఎత్తున బుధవారం దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి పలువురు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, గోపిడి కృష్ణారెడ్డి, నరేందర్‌రావు, దామెర సత్యవతి, తదితరులున్నారు.

ముగిసిన బ్యాడ్మింటన్ పోటీలు



మిర్యాలగూడలోని ఇండోర్ స్టేడియంలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు

మిర్యాలగూడ టౌన్ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపులో గల ఇండోర్ స్టేడియంలో మిర్యాలగూడ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీలు బుధవారం ముగిశాయి. ఈ పోటీల్లో 80 టీంలు పాల్గొన్నాయి. విజేతలకు అసోసియేషన్ అధ్యక్షుడు నవీన్, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ అంజయ్య బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కోచ్ మారబోయిన రామకృష్ణతో పాటు పలువురు క్రీడాకారులు తదితరులున్నారు.

బడుగుల గుండెల్లో నిలిచిన వాజ్‌పేయి



నివాళులర్పిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేసి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డులో వాజ్‌పేయి 6వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దొండపాటి వెంకట్‌రెడ్డి, చిలుకూరి శ్యాం, భాణావత్ రతన్‌సింగ్‌నాయక్, రమేష్, కొండేటి సరిత, పులి విద్యాసాగర్, సీతారాంరెడ్డి, జానకిరాంరెడ్డి, పరంగి శ్యాం, సాంబమూర్తి, అశోక్‌రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తేనే సమాజంలో గుర్తింపు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న శ్రీనివాస్

మిర్యాలగూడ టౌన్ : క్రీడల్లో రాణిస్తేనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ క్యాబినేట్ జాయింట్ సెక్రటరీ మాశెట్టి శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డులో గల క్లీయో స్పోర్ట్స్ స్టేడియంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ సెల్యూలార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, స్నేహభావాన్ని, శారీరక దార్యుఢ్యాన్ని కలిగిస్తాయన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాండరయ్య, రాజశేఖర్, నాగరాజు, లవకుమార్, రవి, అజయ్, మాజీద్, బాలు, శేఖర్ తదితరులున్నారు.

నేడు అడవిదేవులపల్లి మండల సర్వసభ్య సమావేశం

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి మండల సర్వసభ్య సమావేశం ఈనెల 17న స్థానిక రైతు వేదికలో ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీఓ మహ్మద్ షరీఫ్ తెలిపారు. ఈ సమావేశానికి సభ్యులు, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

చదువుతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్



పాండురంగారెడ్డిని సన్మానిస్తున్ననేతలు

హాలియా : చదువుతోనే మంచి భవిష్యత్ ఉంటుందని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ వైష్ణవి బిల్డర్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం అనుముల మండలంలోని హాలియా జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలకు చెందిన 475 మంది విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డిని పలువురు నేతలు శాలువాతో ఘనంగా సత్కరించారు, కార్యక్రమంలో హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, నల్లగొండ జిల్లా కౌన్సిల్ ఫోరం అధ్యక్షుడు వర్ర వెంకట్‌రెడ్డి, తిరుమలగిరి మండల వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం గుండా కృష్ణమూర్తి ఉన్నారు.

విద్యతోనే సమసమాజ అభివృద్ధి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : విద్యతోనే సమసమాజ అభివృద్ధి సాధ్యమని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అల్వాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన సమావేశంలో బ్యాగులు అందజేసి మాట్లాడారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని అన్నారు. గ్రామ సర్పంచ్ పెంకీసు పాపిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచులు శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, పమ్మి జనార్దన్‌రెడ్డి, కేశావత్ జ్యోతిరామకృష్ణ నాయక్, ప్రభావతి సంజీవరెడ్డి పాల్గొన్నారు.

కబడ్డీ క్రీడాకారునికి ఆర్థికసాయం

ఈనెల 24 నుంచి 28 వరకు ఖట్మాండ్‌లో జరిగే ఇండో–నేపాల్ ఇంటర్ నేషనల్ చాంపియన్‌షిప్ 2023 అండర్ – 19 కబడ్డీ పోటీలకు మండలంలోని సుంకిశా ల తండాకు చెందిన రమావత్ శరణ్ ఎంపికయ్యాడు. విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి బుధవారం ఆ క్రీడాకారుడికి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచులు పాపిరెడ్డి, శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, జ్యోతి రామకృష్ణ నాయక్, ప్రభావతి పాల్గొన్నారు.

సెల్‌టవర్ నిర్మాణం ఆపాలంటూ గ్రామస్తుల ఆందోళన



సెల్ టవర్ నిర్మాణం వద్ద ఆందోళన చేస్తున్న గుమ్మడవెల్లి గ్రామస్తులు

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండలంలోని గుమ్మడవెల్లిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరుతూ బుధవారం గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సెల్ టవర్ ఏర్పాటు వల్ల రేడియేషన్ ప్రభావంతో గర్భిణులు, చిన్నారులకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. అనంతరం సెల్ టవర్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దని గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రావణ్‌కుమార్‌కు స్థానిక యువకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బొడ్డుపల్లి అనిల్‌కుమార్, పి.యాదయ్య, నరసింహా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి



రిలే దీక్షలో మాట్లాడుతున్న రామస్వామి

దేవరకొండ: దేవరకొండ ప్రాంతీయ ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి డిమాండ్ చేశారు. బుధవారం ఆస్పత్రి ఆవరణలో శానిటేషన్ కార్మికులు చేపట్టిన రిలే దీక్షలో ఆయన మాట్లాడారు. వంద పడకల ఆస్పత్రికి అనుగుణంగా కార్మికులకు వేతనాలు చెల్లించాలని అన్నారు. ప్రస్తుతం ఆస్పత్రిలో 45మంది కార్మికులు పని చేస్తుండగా కేవలం 32మందికి మాత్రమే వేతనాలు చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి కార్మి కులకు పూర్తి స్థాయి వేతనాలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో జూలూరి వెంకట్రాములు, మల్లయ్య, రామేశ్వరమ్మ, మల్లమ్మ, శారత, తారమ్మ, భద్రమ్మ, కాశయ్య, తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత



డబ్బులు అందజేస్తున్న ఎస్‌కే సలీం

నిడమనూరు: మండల కేంద్రానికి చెందిన సింగి భాగ్యమ్మకు వన్ చాలెంజ్ తరపున రూ.25వేలను బుధవారం మండల కేంద్రంలో అందించారు. గత నాలుగేండ్ల కాలంలో భాగ్యమ్మ భర్త, ఇద్దరు కుమారులు వివిధ కారణాలతో మృతిచెందగా, కోడలు సైతం తన కూతురు ఆద్యను ఆమె దగ్గరే వదిలేసి వెల్లడంతో ఒంటరిగా మిగిలారు. విషయం తెలుసుకున్న వన చాలెంజ్ వ్యవస్థాపకుడు డీఎస్పీ నూకల వేనుగోపాల్ రెడ్డి బాలిక చదువుల కోసం తాను సహకరిస్తానని, తక్షణ సహాయంగా రూ.25వేలను మండల కో ఆప్షన్ మెంబర్ ఎస్‌కే సలీం ద్వారా అందజేశారు. కార్యక్రమంలో గజ్జి శ్రీనివాస్, జంపుల రవి, ఉన్నం ఈశ్వర్, పగిల్ల శివ, మహేందర్, గగోవర్ధన చారి, శేఖర్, ధనుష్, చాంద్‌పాషా తదితలున్నారు.

పెద్దవూర: మూడు రోజుల క్రితం మృతి చెందిన పెద్దవూర మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన నక్కల సైదిరెడ్డి కుటుంబ సభ్యులకు బుధవారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి రూ.5వేల ఆర్థికసాయం అందించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో తిరుమలగిరి వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌లు సుంకిరెడ్డి ప్రభావతిసంజీవరెడ్డి, పమ్మి జనార్ధన్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, జ్యోతిరామకృష్ణ, మట్టపల్లి ప్రదీప్‌రెడ్డి, బుర్రి రాంరెడ్డి, మహేష్, నక్కల సమరసింహారెడ్డి, కోటేష్ పాల్గొన్నారు.